ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 33-36

# మట్టి మనిషి వట్టికోట ఆళ్వారు స్వామి

**డా. కుంద కృష్ణమూర్తి**

ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

ఫోన్ : 95737 64164

**స్థూల సంగ్రహం:** తెలంగాణ వైతాళికుడు. సాహితీ సమరాంగన సంపన్నుడు. సరస్వతీపుత్రుడు అక్షర ఉద్యమనేత వట్టికోట ఆళ్వారు స్వామి. తెలంగాణ ప్రజల జీవితాన్ని, ప్రకృతిని తన కలాన్నే మర సిరంగిగా మార్చి అక్షరాలనే ఇనుపగుండ్లుగా కూర్చి నిరంకుశ భూర్జువా గట్టిగోడలను కూల్చిన గనుడు, తిరుగుబాటు తత్త్వాన్ని పోరాట నేపథ్యాన్ని నరనరాన జీర్ణించుకొని ప్రజలను చైతన్యం కావించడం గొప్ప రచనా కల్పతరువు వట్టికోట ఆళ్వారు స్వామి. గద్వాల సంస్థానంలో ప్రజలపై అధిక పన్ను భారం వేస్తున్న విషయం తెలుసుకొని 'మిజాన్' పత్రికలో ఎండగట్టి సంస్థానాధీశులకు చెమటలు పట్టించిన ధీరోదాత్తుడు ఆళ్వారు స్వామి. 1948లో అరెస్టు అయి 3 నెలల పాటు నిజామాబాదు సెంట్రల్ జైల్‌లో ఉన్నాడు. ఆ సమయంలో అదే జైలులో ఉన్న దాశరథికి పోరాట పాటలు నేర్పినాడు. అలాగే దాశరథి జైల్లో ఉండి రాసిన కవిత్వాన్ని జైలు గోడలపై బొగ్గుతో రాసి, వాటిని కంఠం చేసి ప్రజలకు నిజాలను తెలియజేస్తూ ఈ కవిత్వాలను జాతికి అందించాడు. స్వాతంత్రీయ సాహిత్యరంగాల్లో చురుకుగా పనిచేస్తూ ఉద్యమాలు నడిపిన మహనీయుడు ఆళ్వారుస్వామి. కవిత రచనలలోను సురవరం ప్రతాపరెడ్డి రాసిన హైందవ ధర్మాలు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర అనే గ్రంథంతో పాటు అత్యంత ప్రజాదారణ పొందిన కాళోజీ నారాయణరావుగారి కవితా సంకలనం 'నా గొడవ' కూడా ప్రథమంగా అచ్చు చేయించింది. దేశోద్ధారక గ్రంథమాలనే సాహిత్యమే ఉచ్ఛ్వాస, నిశ్వాసలుగా జీవిస్తూ పుస్తక చేద్యం చేస్తున్న ఆళ్వారు స్వామి 'నా గొడవ' స్ఫూర్తి. తాను కూడా 'కలహలం' పట్టి 'రామప్ప' పేరున కథలు, కవితలు, నాటకాలు రాసి, నేను సైతం అంటూ ఆనాడు ఉవ్వెత్తున ఎగసి పడుతున్న ఉద్యమ కెరటాలకు హలలుగా మలచినాడు.

**కీలకపదాలు:** మట్టి మనిషి, సాహితీ సమరాంగన, చరిత్ర

నవంబర్ 1, 1915లో తల్లి సింహాద్రమ్మ, తండ్రి రామచంద్రాచార్యులు. ఈ పుణ్యదంపతులకు పుట్టిన పుష్పమే ఆళ్వారు స్వామి. స్వగ్రామం చెరువు మందారం, శాలిగౌరారం మండలం, నకిరేకల్ దగ్గర, నల్గొండ జిల్లా. కటిక నిరుపేద బ్రాహ్మణ కుటుంబం. బాల్యదశలోనే తండ్రిని కోల్పోయిన అభాగ్యుడు. కాంచనపల్లి సీతారామారావు అనే ఉపాధ్యాయుని దగ్గర అక్షరాలు నేర్చుకున్నాడు. సూర్యాపేటకు నివాసం మార్చిన తరువాత కోదాటి నారాయణరావు గ్రంథాలయంలో పత్రికలు, గ్రంథాలు చదవడం అలవాటు చేసుకున్నాడు.

విజయవాడలో కొద్దికాలం కార్మికునిగా, పనిచేస్తూ నాటి స్వాతంత్ర్య ఉద్యమాలల్లో పాల్గొని జైలు జీవితం గడిపాడు. 1933లో హైదరాబాదు వచ్చి గోల్కొండ పత్రికలో ప్రూఫ్‌రీడర్‌గా పనిచేశాడు. 1938లో దేశోద్ధారక గ్రంథమాల స్థాపించి దాని ద్వారా ప్రముఖ రచయితలు, కవులు రాసిన దాదాపు 35 పుస్తకాలు ప్రచురించి ఊరూర తిరిగి గ్రంథాలు పంచుతూ లోకజ్ఞానం చెప్పాడు. లోకాన్ని చైతన్యం చేశాడు.

1937లో నిజామాబాదులో జరిగిన ఆంధ్రమహాసభల్లో పాల్గొన్నాడు. ఆళ్వారు స్వామి అతివాదుల పక్షాన నిలిచాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సత్యాగ్రహం చేసి సికింద్రబాద్‌లో జైలు

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 33-36

జీవితం గడిపాడు. హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్, ఆర్య సమాజం, ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీ, అభ్యుదయ రచయితల సంఘం వంటి సామాజిక సాహిత్యాల అన్నింటిలో కార్యకర్తగా నాయకునిగా పనిచేసాడు.

గద్వాల సంస్థానంలో ప్రజలపై అధిక పన్ను భారం వేస్తున్న విషయం తెలుసుకొని 'మిజాన్' పత్రికలో ఎండగట్టి సంస్థానాధీశులకు చెమటలు పట్టించిన ధీరోదాత్తుడు ఆళ్వారు స్వామి. 1948లో అరెస్టు అయి 3 నెలల పాటు నిజామాబాదు సెంట్రల్ జైల్‌లో ఉన్నాడు. ఆ సమయంలో అదే జైలులో ఉన్న దాశరథికి పోరాట పాటలు నేర్పినాడు. అలాగే దాశరథి జైల్లో ఉండి రాసిన కవిత్వాన్ని జైలు గోడలపై బొగ్గుతో రాసి, వాటిని కంఠం చేసి ప్రజలకు నిజాలను తెలియజేస్తూ ఈ కవిత్వాలను జాతికి అందించాడు. స్వాతంత్రీయ సాహిత్యరంగాల్లో చురుకుగా పనిచేస్తూ ఉద్యమాలు నడిపిన మహనీయుడు ఆళ్వారుస్వామి.

అక్కడి ఖైదీలతో ఏర్పడిన సంబంధాలతో 'జైలులోపల' అనే పేరుతో కథలు రాసాడు. అదే విధంగా 1935-45 మధ్యకాలం నాటి తెలంగాణ స్థితిగతులను సాంఘిక జీవన విధానాన్ని ఔపోసన పట్టి 'ప్రజల మనిషి', 'గంగు' నవలలను రాసాడు. తెలంగాణ ప్రాంతంలో నాటి పట్వారీలు ప్రభుత్వ అధికారులు చేస్తున్న దోపిడిని దౌర్జన్యాన్ని ప్రశ్నించిన ప్రబోధించిన చిత్రణమే ప్రజల మనిషి నవల.

రెండవ నవల 'గంగు'. ఇది అసంపూర్ణం అయినప్పటికీ ఈనాటి తెలంగాణ సాయుధపోరాటం స్థితిగతులను వివరించి నూతన చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. 1951లో 'గుమస్తా' అనే పత్రిక స్థాపించి గుమస్తాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ఆళ్వారు స్వామి. తెలంగాణలో సాహిత్య వ్యాప్తి చేసి, సాహిత్యాభిలాష కలిగించాడు. ధర్మరాజు అనే కలం పేరుతో ఎన్నో రచనలు చేశాడు. కనువిప్పు అనే నాటకం రాసి 1955లో ప్రదర్శింపజేశాడు. 'పరిగె' అనే కథలో మల్లయ్య ఎలా జైలు పాలయిండు. తరువాత ఆయన కుటుంబం పడ్డ కష్టాలు తదుపరి నామాలను అక్షరములుగా గూర్చాడు. ఆ తరువాత 'మెదడుకు మేత' కథలో హిందూ, ముస్లిం కొట్లాటకు నాటి ఇంగ్లీషు వాళ్ళ రాజకీయ విధానాలే కారణం అని పేర్కొన్నారు. చీకటి, కథ అడ్డం తిరిగింది, దీపావళి, గాలిపటం వీరు రాసిన ముఖ్యమైన కథానికలు.

కవిత రచనలలోను సురవరం ప్రతాపరెడ్డి రాసిన హైందవ ధర్మాలు, ఆంధ్రుల సాంఘిక చరిత్ర అనే గ్రంథంతో పాటు అత్యంత ప్రజాదారణ పొందిన కాళోజీ నారాయణరావుగారి కవితా సంకలనం 'నా గొడవ' కూడా ప్రథమంగా అచ్చు చేయించింది. దేశోద్ధారక గ్రంథమాలనే సాహిత్యమే ఉచ్ఛ్వాస, నిశ్వాసలుగా జీవిస్తూ పుస్తక చేద్యం చేస్తున్న ఆళ్వారు స్వామి 'నా గొడవ' స్ఫూర్తి. తాను కూడా 'కలహాలం' పట్టి 'రామప్ప' పేరున కథలు, కవితలు, నాటకాలు రాసి, నేను సైతం అంటూ ఆనాడు ఉవ్వెత్తున ఎగసి పడుతున్న ఉద్యమ కెరటాలకు హలలుగా మలచినాడు.

తెలంగాణలో అణచివేతను, దొరల దౌర్జన్యాలను తన సిరా చుక్కలతో ఏకీకృతం చేసిన 'ప్రజల మనిషి' 1955లో ప్రచురితం అయిన తొలి నవలను తెలంగాణ ఇతిహాసంగా చెప్తారు. ఒకవైపు ఆంధ్ర మహాసభల కార్య కలాపాలల్లో చురుకుగా పాల్గొంటూ మరోవైపు కాంగ్రెస్ సభలకు హాజరు అయ్యేవాడు ఆళ్వారు స్వామి. సహజంగానే పీడిత తాడిత జన పక్షపాతి అక్షరాల ద్వారా పరోక్ష పోరాటం చేయడమే కాకుండా ప్రత్యక్ష కార్యాచరణలోకి దిగితే మరింత ఫలితం సాధించవచ్చనే ఆలోచనతో 1944లో గుమస్తాల సంఘాన్ని ఏర్పాటు చేసినాడు.

ఆ తరువాత 1946లో కమ్యూనిస్టు పార్టీలో చేరి ఆయన ఎజెండా పట్టిన తన ఎజెండా మాత్రం నిరంకుశత్వాన్ని తన కలం చాతుర్యంతో పోరాడడమే ఆయన లక్ష్యం. దొడ్డి కొమురయ్య నాయకత్వాన సాగిన ఊరేగింపుపై అమానుషంగా జరిగిన కాల్పుల సంఘటనకు సంబంధించి నిజ నిర్ధారణ చేయడానికి పద్మజనాయుడుని వెంటపెట్టుకొని వెళ్ళిన మొదటి పౌరహక్కుల నేత ఆళ్వారు స్వామి. దొడ్డి కొమురయ్య 'మీజాన్' పత్రికల్లో ఆళ్వారుస్వామి రాసిన వార్త ఆనాటి తెలంగాణ, సమాజాన్ని ఒక్క కుదుపు కుదిపేసింది.

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 33-36

ఎప్పుడు ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించే ఆళ్వారు స్వామి రెండవ ప్రపంచ యుద్ధభావ తాకిడికి తీవ్ర ఆహార సంక్షోభాన్ని ఎదురుకొన్న హైదరాబాదు ఆహార కొరతపై అకిల పక్షాలను ఏకం చేసిన అజాతశత్రువు ఆళ్వారు స్వామి కలం పోటుకు బీటలు పారని కోటలు లేవు. సామాన్య ప్రజానీకం పట్ల అరాచకాన్ని ప్రదర్శించే సంస్థానాధీశులపై అక్షర సమరం చేసిన కలం యోదుడు ఆళ్వారు స్వామి.

రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి గార్లతో కలిసి నడిచాడు. పోరాటంలో జన బాహుళ్యాన్ని పొందిన కవి రత్నం. "ఓ నిజాం పిశాచమా కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ దాశరథి పద్యాన్ని జైలు గోడలపై రాస్తూ 'జై తెలంగాణ నినాదాన్ని మారుమ్రోగించిన తిరుగుబాటు నగార ఆళ్వారు స్వామి.

జైలు జీవితంలో ఆళ్వారుస్వామి చూపించిన అభిమానానికి కృతజ్ఞతతో 'అగ్నిదార' అనే పుస్తకాన్ని అంకితం ఇచ్చాడు. డా. కృష్ణమాచారి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత జనావళికి అంతామేలే జరుగుతుందని భావించిన ఆశావాదులల్లో ఒకరు ఆళ్వారు స్వామి. దేశం తెల్లదొరల పాలన నుండి నల్ల దొరల పాలనలోకి వచ్చిందని, నగ్నసత్యాన్ని గ్రహించి ప్రజా ప్రభుత్వాన్ని నిలదీసిన మొదటి వ్యక్తి ఆళ్వారు స్వామి.

రచనలో కాల్పనిక కథలకు తావేలేదు. ఆయన రచనలు అన్ని స్వయంగా తాను చూసిన అనుభవించిన విషయాలనే ఆయన రచనగా మలచి ప్రజల్లో చైతన్య దీప్తిని నింపాడు. ప్రపంచ తిరుగుబాటు చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయాన్ని, తెలంగాణ స్వాతంత్ర్య పోరాటాన్ని నిజాము నిరంకుశ పాలనపై తెలంగాణ పల్లె ప్రజలు సాగించిన అస్తిత్వ హక్కుల సమరాన్ని అణువణువు అక్షరబద్ధం చేసిన పుస్తకం 'ప్రజల మనిషి'.

తెలంగాణ ప్రాంతం నిజాం చెరనుండి విడిబడి భారతదేశంలో ఒక రాష్ట్రంగా అవతరించిన తరువాత సాయుధ రైతాంగ పోరాటం దెబ్బకు పట్నాలకు వలస వచ్చిన దొరలు, భూస్వాములు, జమీందార్లు, జాగీరుదార్లు, మిలిట్రీ మరియు పోలీస్ అండలతో ప్రజలపై చేసిన ప్రతీకార చర్యల గురించి, దాడుల గురించి 'తన గిరిదావరి' కథలో పూసగుచ్చినట్లు వివరించాడు. స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఉర్దూను అధికార భాషగా రద్దు చేసి తెలుగు రాని వారిని ప్రభుత్వ ఉద్యోగాల నుంచి తొలగించి వారి స్థానం సీమాంధ్రులను భర్తీ చేయడం వల్ల ఇబ్బందులకు గురైన ముస్లిం గురించి కూడా తన గిర్దావరి కథలో ఆనాటి పాలకులను తూర్పారబట్టిన ప్రజాకవి ఆళ్వారు స్వామి.

తనదైన శైలిలో, అది కథలైన, కవిత్వమైన, నాటకమైన, విమర్శjైన వ్యాసమైన తనదైన ముద్రవేసిన సాహితీద్రష్ట. తెలంగాణ భాషకు, యాసకు తన రచనల ద్వారా పట్టంకట్టి పట్టాభిషేకం చేసిన కవిరాజు ఆళ్వారు స్వామి. ఇలా పలు విధాల అక్షరసేద్యం చేసి తెలంగాణ సాహిత్యగాథలను పరిపుష్టి చేసిన సాహితీకృషీవలుడు వట్టికోట ఆళ్వారు స్వామి.

మేధావి, కొత్తబాట, సాహసం, కనువిప్పు నాటకాలు రాసాడు. తను జీవితకాలం మొత్తం ప్రజల మధ్యలోనే గడిపిండు. దాశరథి తాను రాసిన 'అగ్నిధార' గ్రంథాన్ని ఆళ్వారు స్వామికి అంకితం ఇచ్చాడు. దాశరథి చేత అబద్ధ అసురుల పాలిట తళ్వారు మన ఆళ్వారు అని 12 ఆళ్వారులలో వట్టికోట ఒకరని కాళోజీ చేత పిలవబడినాడు. తనకంటే తన కుటుంబం కంటే తెలంగాణ ప్రజలను సాహిత్యాన్ని ఎక్కువగా ప్రేమించిన మట్టి మనిషి ఆళ్వారు స్వామి. హోటల్‌లో సర్వరుగా జీవితాన్ని ప్రారంభించి తెలంగాణ వైతాళికుడిగా ఎదిగిన మహోన్నతుడు ఆళ్వారు స్వామి.

ముగింపు: గ్రంథాలయ ఉద్యమాలు ఆధ్యునిగా పనిచేసి తెలంగాణ సాహిత్యానికి పాదులువేసి ప్రాణం పోసింది ఆళ్వారు స్వామి. ఆయన శిష్ట ప్రతిభా విశేషాలు ఉన్న వ్యక్తి కనుకనే తెలంగాణ వచ్చిన తర్వాత

ఆయన శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఆయన చేసిన సేవలకు గుర్తుగా హైదరాబాదు కేంద్ర గ్రంథాలయానికి 'వట్టికోట ఆళ్వారు స్వామి కేంద్ర గ్రంథాలయం'గా నామకరణం చేయడం జరిగింది. అదే విధంగా ఆయన స్వగ్రామంలో మరియు హైదరాబాదులో ట్యాంక్‌బండ్ మీద ఆయన విగ్రహం పెట్టడం జరిగింది.

ఆళ్వారు పేరిట ఒక అవార్డు ఏర్పాటు చేసి ప్రతి ఏటా ఆయన మార్గంలో కృషి చేసిన వారికి రచయితలుగా గుర్తించి సన్మానంతో గౌరవిస్తే సముచితంగా ఉంటుందని అనేక మంది సాహితీవేత్తల అభిప్రాయం అదే విధంగా ఆయన రచనలను సమాజంలోకి తీసుకుపోవాలి. అది మన బాధ్యత అందరి మీద ఉంది అని గ్రహించాలి. ఈ తెలంగాణ కవి వైతాళికుడు 1961 ఫిబ్రవరి 5న తెలంగాణ సాహితీ ప్రపంచాన్ని విడిచి వెళ్ళిన దిగ్గజం. తన రచనల ద్వారా తెలంగాణను మేలుకొలిపిన అభ్యుదయ కిరణాలు నేటి నవ తెలంగాణ నిర్మాణానికి దిశానిర్దేశం చేయగలిగిన దివిటీలు అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఆధార గ్రందాలు:

1. మట్టి మనిషి, ఆళ్వారు స్వామి, వట్టికోట, ప్రజాశక్తి బుక్ హౌజ్, హైదరాబాద్, 1992.

2. ప్రజలమనిషి, ఆళ్వారు స్వామి, వట్టికోట, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2001.